క్లుప్తంగా

నివాళి



కోదండరామశర్మ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, డీసీసీబీ చైర్మన్

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరుకు చెందిన వేదపండితుడు కోదండరామశర్మ(85) ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి శనివారం చిల్లకూరు చేరుకుని కోదండరామశర్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోదండరామశర్మ ఇటీవల మృతి చెందాడు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పగడాల హరిబాబురెడ్డి, నాయకులు వెంకటరత్నం పాల్గొన్నారు.

ఎంపీపీ రాజశేఖర్‌కు పరామర్శ



డక్కిలి ఎంపీపీ రాజశేఖర్‌ను పరామర్శిస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

డక్కిలి: ఎంపీపీ గోను రాజశేఖర్‌ను శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి పరామర్శించారు. ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో ఆమె ఆయనను పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరాతీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో దగ్గవోలు సొసైటీ అధ్యక్షుడు జి.శ్రీనివాసులు నాయుడు, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



రాపూరులో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

రాపూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు శనివారం నెహ్రూ యువ కేంద్రం, రాపూరు యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. యూత్ క్లబ్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు హక్కు పొందాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి, అధ్యాపకులు సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహికంగా ఎలుకలను నిర్మూలించాలి



ఎలుకల నివారణ మందును కలుపుతున్న వ్యవసాయ సహాయకులు

చిల్లకూరు : పంటలను రక్షించుకునేందుకు రైతులు సామూహికంగా ఎలుకలను నిర్మూలించాలని ఏవో భవానీ తెలిపారు. ఆమె శనివారం ముత్యాలపాడు ఆర్బీకే పరిధిలోని రైతులకు ఎలుకల నివారణ మందు వినియోగంపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎలుకల నివారణ మందును ఉచితంగా అందజేస్తుందని, దాన్ని వినియోగించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ క్రాప్ నమోదు ప్రక్రియ శనివారంతో ముగిసినట్టు ఏవో భవానీ తెలిపారు. మండలంలో 2,050 మంది రైతులు 7 వేల ఎకరాల్లో పంటలు సాగు చేసినట్టు తెలిపారు. వ్యవసాయ సహాయకులు చెంచుక్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లకీ సేవ



స్వామిని పల్లకిలో ఊరేగిస్తున్న అధికారులు

చిల్లకూరు : మండలంలోని కలవకొండలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం స్వామికి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత లక్ష్మీనరసింహస్వామికి విశేష పూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఊరేగించారు.

కండలేరులో 10.835 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 10.835 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 280 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, హైలెవల్ కాలువకు 120, లోలెవల్ కాలువకు 360 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం





బాలాయపల్లి వలంటీర్లను సన్మానించి జ్ఞాపికలను అందజేస్తున్న నేదురుమల్లిరాజ్యలక్ష్మి, రామ్‌కుమార్‌రెడ్డి, డక్కిలిలో వలంటీర్లతో నేదురుమల్లి

- వలంటీర్ల సేవకు వందనం
- సీఎం ఆశయాలను నెరవేర్చండి
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : ప్రభుత్వ సేవలను ప్రజలకు ఇంటి వద్దకే అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో శనివారం బాలాయపల్లి, డక్కిలి మండలాలకు చెందిన వలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. ఇందులో మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. వారు కరోనా సమయంలో చేసిన సేవలు అభినందనీయమని, వారికి వందనం చేస్తున్నట్టు పేర్కొన్నారు. మూటలు మోసే ఉద్యోగులంటూ వలంటీర్లను చంద్రబాబు చులకన చేసి మాట్లాడారని గుర్తు చేశారు. వారి విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని వివరించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు సీఎం వైఎస్ జగన్‌కు రెండు కళ్లు అని అన్నారు. వలంటీర్ల సేవలను గుర్తించి వా రిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది పురస్కారాలతో సత్కరిస్తోందన్నారు. మరింత బాధ్యతతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి వలంటీర్లకు శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ బాలాయపల్లి, డక్కిలి మండలాల కన్వీనర్లు కార్తీక్ రెడ్డి, పెట్లూరి జగన్‌మోహన్‌రెడ్డి, డక్కిలి ఎంపీపీ జి.రాజశేఖర్, వైస్ ఎంపీపీ వాన పార్వతి, పీఏసీఎస్ అధ్యక్షుడు రావెళ్ల వెంకటకృష్ణమనాయుడు, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీపీ చెంచయ్య, నేతలు రమేష్ చౌదరి, వేణు నాయుడు, వెంకటసుబ్బయ్య, వెందోటిసుప్రజ, గాయత్రి, కాటూరి ప్రసాద్, హరికృష్ణ, గోపాల్, రామ్మూర్తి, జి.శ్రీనివాసులునాయుడు, కె.ప్రభాకర్‌బాబు పాల్గొన్నారు.



వెంకటగిరి మున్సిపాలిటీలోని వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న నేదురుమల్లి



వెంకటగిరి రూరల్‌లోని వలంటీర్లతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సేవలకు ప్రతి రూపం వలంటీర్లు

వెంకటగిరి రూరల్ : సేవలకు ప్రతిరూపం గ్రామ, వార్డు వలంటీర్లు అని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని నేదురుమల్లి నివాసంలోని ఎన్‌జేఆర్ భవనంలో శనివారం మధ్యాహ్నం వెంకటగిరి రూరల్, మున్సిపాలిటీలోని వలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ఇంటి వద్దకే పథకాలు అందించేందుకు సీఎం జగనన్న వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారని తెలిపారు. ఆయన ఆశయాల సాధనకు మరింత బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీ బాబు, జేసీఎస్ కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, విప్ పూజారి లక్ష్మి, వైస్ చైర్మన్ సిహెచ్ ఉమామహేశ్వరి, వైఎస్సార్ సీపీ రూరల్ అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, నాయకులు పీఏసీఎస్ నాగయ్య, సదారెడ్డి, కంచి గురుప్రసాద్, యాతలూరు సుబ్బరాయులు, శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లే జగనన్న గుండె చప్పుడు



వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: గ్రామ, వార్డు వలంటీర్లే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుండె చప్పుడు అని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. పెళ్లకూరులోని చాగణం ట్రస్ట్ ప్రాంగణంలో శనివారం వలంటీర్లకు సేవా పురస్కారాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు, పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. కరోనా కష్టకాలంలో వైద్య బృందాలతో కలిసి వలంటీర్లు ప్రాణాలను కూడా లెక్కచేయకుండా విశేష సేవలు అందించారని కొనియాడారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా మరింత బాధ్యతగా పనిచేయాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్నాయని, సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్ధిదారులతో పాటు జగనన్న సుపరిపాలన కోసం ఎదురు చూస్తున్న ప్రజలతో ఓట్లు వేయించడానికి వలంటీర్లు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, ఎంపీడీవో సురేష్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం, జేసీఎస్ కన్వీనర్ రఘునాయుడు, నాయకులు మోహన్‌రెడ్డి, మోహన్, చెంగయ్య, సురేష్ రెడ్డి, రమణారెడ్డి, చక్రపాణి, మాతయ్య, లింగమ నాయుడు, మునిరాజ, కృష్ణయ్య పాల్గొన్నారు.

వలంటీర్లు సైనికుల్లా పనిచేయాలి

దొరవారిసత్రం : రానున్న ఎన్నికల్లో ప్రతి వలంటీర్ సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం గ్రామ వలంటీర్లకు పురస్కారాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు, సేవలను అందించడంతో వలంటీర్లు నిబద్ధతతో పనిచేశారని, అదే ఉత్సాహంతో రానున్న ఎన్నికల్లోనూ పనిచేసి జగనన్నకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. మరోసారి ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు అబద్ధపు హామీలు ఇస్తు న్నాడని, ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ‘మీకు మేలు జరిగి ఉంటేనే తనకు ఓటు వెయ్యండి’ అని జగనన్న అడుగుతున్నాడని, అదే ధైర్యం, దమ్ముతో చంద్రబాబు అడగ గలడా అని ప్రశ్నించారు. అనంతరం వలంటర్లకు పురస్కారాలు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మౌలా, డీఎల్‌డీవో వెంకటశేషయ్య, నాయకులు శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్ రెడ్డి, రాజగోపాల్, సుధాకర్ పాల్గొన్నారు.



దొరవారిసత్రం : పురస్కారాలు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే, నాయకులు

నేడు గోగినేనిపురంలో సిద్ధం సన్నాహక సమావేశం



సిద్ధం సన్నాహక సమావేశ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేరిగ మురళీధర్

గూడూరు రూరల్ : మండలంలోని గోగినేనిపురం వద్ద ఉన్న ముత్తుమారి అమ్మన్ కల్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం 4 గంటలకు సిద్ధం సన్నాహక సమావేశం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన శనివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి సిద్ధం సన్నాహక సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు సిద్ధం సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ఆయన విందూరులో విస్తృతంగా పర్యటించారు. దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కలుసుకున్నారు. ఎన్నికల ప్రణాళికపై చర్చించారు. అనంతరం ఆదివారం జరగనున్న సిద్ధం సన్నాహక సమావేశానికి రావాలని ఆహ్వానించారు. ఎంపీపీ బూదూరు గురవయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లు విజయకుమార్‌రెడ్డి, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, విందూరు సర్పంచ్ మస్తానయ్య, అశోక్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, బట్టా గోపీ యాదవ్, పూర్ణ చంద్ర, దయాకర్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యా యత్నం

సైదాపురం: గిద్దలూరులో శనివారం ఇంటి స్థలం విషయమై వివాదం చోటుచేసుకోవడంతో మనస్తాపం చెంది వ్యక్తి విషపు గుళికలు తిని ఆత్మహత్యకు యత్నించాడు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ కథనం మేరకు.. గిద్దలూరుకు చెందిన శివ, చంద్రారెడ్డి మధ్య స్థలం విషయమై వివాదం చెలరేగింది. మనస్తాపం చెందిన శివ విషపు గుళికలు తిన్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



మృతిచెందిన భాస్కర్

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని ఇలుపూరు గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ వేలూరు భాస్కర్ (45) శనివారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఎస్‌ఐ రహీంరెడ్డి కథనం.. శనివారం వేకుజామున 4గంటల సమయం భాస్కర్ సూళ్లూరుపేట పట్టణానికి టిప్పర్ లారీ ద్వారా భాస్కర్ ఇసుకను తరలిస్తున్నాడు. మన్నారుపోలూరు సమీపంలో వట్రపాళెం వద్ద టిప్పర్ లారీకి 11కేవీ విద్యుత్ తీగ తగులుకుంది. విద్యుత్ తీగను తొలగించే క్రమంలో భాస్కర్ షాక్‌కుగురై అక్కడికక్కడే మృతిచెందాడు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటగిరి రూరల్ : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి అనుష తెలిపారు. పట్టణంలోని బంగారుపేట సచివాలయం వద్ద శనివారం న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రుల ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలని, నిందితులపై దిశ, పోక్సో చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఏపీపీ ప్రకృతి కుమార్, న్యాయవాదులు రాజారావు, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి అనూష

చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు శనివారం పాఠశాల హెచ్‌ఎం వరప్రసాద్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో మూఢ నమ్మకాలను పోగొట్టేందుకు జేవీవీ ప్రతి సంవత్సరం చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తోందన్నారు. విజేతలకు డాక్టర్ కుదుముల నారాయణ దాతృత్వంతో బహుమతులు అందజేసినట్టు చెప్పారు. జేవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచునారాయణ, రామ్మోహన్, ప్రభాకర్, గుర్రం విజయ్ బాబు, సుబ్బారావు, ఆనంద్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం వరప్రసాద్

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

తడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనికీ తనిఖీ బృందం చేసిన పరిశీలనలో తేలిన అంశాలపై చర్చించారు. డ్వామా పీడీ సీవీ శ్రీనివాసప్రసాద్ అధ్యక్షతన 2022–23లో రూ.4.44 కోట్లతో చేపట్టిన 668 పనులు, 2023–24లో రూ.25 లక్షలతో చేసిన 19 పనులను సామాజిక తనిఖీ బృందం తనిఖీలు చేసింది. ఈ క్రమంలో తమ విచారణలో గుర్తించిన అంశాల వారిగా ప్రిసైడింగ్ అధికారి లక్షా తొమ్మిది వేల ఏడు వందల రూపాయల ఆదేశించారు. ఉపాధి హమీ సిబ్బంది రికార్డులు సరిగా నిర్వహించని కారణంగా లక్షా ఆరవై నాలుగు వేల ఐదు వందల రూపాయల ఫెనాల్టీ విధించారు. మాంబట్టు, కొండూరు, రామాపురం ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికీ 100 రోజుల పని కల్పించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేరఘురెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, ఏపీడీ రవికుమార్ నాయుడు, ఎంపీడీవో ఆమోసుబాబు, ఎస్‌ఆర్‌పీ తిరుమలేష్, ఏపీవోలు విజయ్ భాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావేదికలో విచారణ చేస్తున్న అధికారులు

గంజాయి స్వాధీనం

– ఒకరి అరెస్టు

చిల్లకూరు: బస్సులో కర్ణాటకకు గంజాయిని అక్రమంగా తీసుకుని వెళుతున్న ఓ వ్యక్తిని చిల్లకూరు పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ అంజిరెడ్డి కథనం మేరకు.. ముందుగా అందిన సమాచారం ప్రకారం పోలీసులు బూదనం టోల్ ప్లాజా వద్ద శనివారం ఉదయం వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో అక్కడ ఓ వ్యక్తి అనుమానాస్పదంగా బ్యాగు తీసుకుని వెళుతుండడంతో అతన్ని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. విచారణలో అతను ఒడిశా నుంచి మూడు కిలోల గంజాయిని తీసుకుని కర్ణాటకకు వెళ్తున్నట్టు తెలిసింది. ఆ మేరకు అతన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

నేత్రానందకరంగా శ్రీవారి కల్యాణం



స్వామి వారి కల్యాణం చేస్తున్న వేదపండితులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో శనివారం పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి, ఆది లక్ష్మీదేవి, చెంచు లక్ష్మీదేవి కల్యాణాన్ని అర్చకులు, వేదపండితులు నేత్రానందకరంగా జరిపించారు. ఉదయం 4 గంటలకు అభిషేకం, 5 గంటలకు సుప్రభాతం, 6 గంటకు పూలంగి సేవ నిర్వహించారు. 10 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్యకల్యాణ మండపంలో కొలువుదీర్చి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

గూడూరు రూరల్ : మార్చి 9వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానా బేగం కోరారు. ఆమె శనివారం గూడూరులోని కోర్టు హాల్‌లో న్యాయవాదులు, పోలీసు అధికారులు, శ్రీరామ్ చిట్స్ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్, భరనం, భూతగాదా తదితర కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ మేరకు న్యాయవాదులు, పోలీసులు ఇరు వర్గాల వారికి అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి మురళీధర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.వి.సులోచనారాణి, అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పి.లోకనాథం, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పి.శంకరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, రూరల్ ఎస్‌ఐ మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ఏర్పేడు: మండలంలోని అంజిమేడు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు అందించిన వివరాలు..శ్రీకాళహస్తికి చెందిన కుమారస్వామి(35), వినీత్(27) ద్విచక్ర వాహనంపై తిరుపతికి వెళుతున్నారు. అంజిమేడు వద్ద ముందు వెళుతున్న కారును అధికమించబోయి అదుపు తప్పడంతో ప్రమాదం జరిగింది. గాయపడిన ఇద్దరినీ చికిత్స నిమిత్తం 108 వాహనంలో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శనేశ్వరస్వామికి విశేష పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని శ్రీశనేశ్వర స్వామి సన్నిధిలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి తైలాభిషేకం , జలాభిషేకం చేసి, ధూప దీప నైవేద్యాలు, పంచ హారతులు సమర్పించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి శనివారమూ స్వామికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ.



తైలాభిషేకం చేస్తున్న అర్చకస్వామి

పీఎంశ్రీ పనుల పరిశీలన

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రమైన బుచ్చినాయుడుకండ్రిగలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పీఎంశ్రీ పనులను శనివారం జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త శ్రీధర్, అకడమిక్ మానిటరింగ్ అధికారి శివశంకరయ్య, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సారథి పరిశీలించారు. వారు మాట్లాడుతూ పీఎంశ్రీ పథకం కింద జిల్లాలో 23 పాఠశాలలు ఎంపికయ్యాయని తెలిపారు. అందులో బుచ్చినాయుడుకండ్రిగలోని పాఠశాల ఒకటి అని తెలిపారు. మొదటి విడతలో పీఎంశ్రీ పథకంలో రూ. లక్ష నిధులతో క్రీడా మైదానం మరమ్మతు పనులు జరుగుతున్నాయన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి, బడికి సక్రమంగా రాని వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, బడికి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈఓ మునిసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్రీడా మైదానం పనులను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

వంట పాత్రల వితరణ

సత్యవేడు: మండలంలోని కాళమనాయుడుపేటకు చెందిన మురళీకుమార్, రుక్మిణి దంపతుల కుమారుడు, పూర్వ విద్యార్థి కార్తీక్‌సాయి వంట పాత్రలను పాఠశాలకు వితరణగా అందజేశారు. చెన్నైలో స్థిరపడిన ఆయన శనివారం స్వగ్రామానికి వచ్చి పాఠశాల హెచ్‌ఎం కోటీశ్వరంను కలిసి గ్యాస్ స్టౌ, నీటి డ్రమ్ము, ప్లేట్లు, బిందెలు అందజేశారు. అదేవిధంగా అంగన్‌వాడీ పిల్లలకు అవసరమై వస్తువులు అందజేస్తానని ఆయన తెలిపారు. సర్పంచ్ టి.జయ, ఎంపీటీసీ సభ్యుడు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.